# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 306 పేజీలు - 6 గురువారం 26 సెప్టెంబర్ 2024



## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.






- ఇంజనీరింగ్ స్టూడెంట్స్‌కీ బేసిక్ నాలెడ్జి ఉంటలేదు
- గంజాయి, డ్రగ్స్ పెడ్లర్‌గా మారుతున్న విద్యార్థులు
- ఉపాధి అవకాశాలతోనే సన్మార్గంలోకి యువత
- సరైన ప్రమాణాలు పాటించని కళాశాలపై చర్యలు
- స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

## తెలంగాణను దేశంలోనే రోల్డ్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం

**తొలి అక్షరం/హైదరాబాద్ ,సెప్టెంబర్ 25:** త్వరలోనే మరో 35 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్ బీఎఫ్ఎస్ఐ స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులు, నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్యను గుర్తించామని, అన్ని శాఖల్లో ఖాళీల భర్తీ ప్రక్రియ చేపట్టామని తెలిపారు.

వివరాలు 2లో

## ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని సిఎం

- సర్పంచ్‌లకు న్యాయం చేస్తామని..అన్యాయం
- మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ విమర్శలు



**తొలి అక్షరం//హైదరాబాద్, సెప్టెంబర్ 25:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఒక్క మాటా నిలబెట్టుకోలేదని మల్కాజ్‌గిరి బిజెపి ఎంపి ఈటల విమర్శించారు. ఆయన టిపిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సర్పంచ్‌లకు న్యాయం చేస్తానని చెప్పి ఇప్పుడు సిఎం అయ్యాక వారికి అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు బుధవారం జరిగాయి. ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన ఈటల రాజేందర్ ఈ సందర్భంగా మాటాడుతూ సర్పంచులు, గ్రామ పంచాయతీలను కేసీఆర్ ప్రభుత్వం విస్మరిస్తుందని రేవంత్ రెడ్డీ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు మాట్లాడారని, బిల్లులు రాక 60 మంది సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్నారని అప్పుడు రేవంత్ అన్నారని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు కాంగ్రెస్ వచ్చిన తర్వాత రేవంత్ అనాడు మాట్లాడిన ఒక్క మాట కూడా అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఆయనని పలకరించిన నాథుడే లేడని వాపోయారు. అడ్డదారులు తొక్కి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న సర్పంచ్‌ల బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. దసరాలోపు పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ చేయాలని ఈటల డిమాండ్ చేశారు. లేకుంటే మిమ్మల్ని ఎక్కడికి అక్కడ అడ్డుకునేందుకు సర్పంచ్‌లు సిద్దంగా ఉన్నారని హెచ్చరించారు. సర్పంచ్‌ల ఆందోళనకు బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, సర్పంచ్‌ల పదవి కాలం పూర్తయ్యి ఏడు నెలలు దాటినా ఎన్నికలు ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. పాలక మండలి లేక గ్రామాల్లో చెత్త పేరుకుపోతోందని, రేవంత్ గ్రామాలను వల్లకాడుగా మార్చారని ఆరోపించారు. వెంటనే రిజర్వేషన్లు ప్రకటించి సర్పంచ్ ఎన్నికలు జరపాలని కోరారు.

## మూసీ సుందరీకరణ పేరుతో కుంభకోణం

- రూ.లక్షన్నర కోట్లు ఖర్చు పెట్టే అవసరం ఉందా
- శుద్ధి ప్లాంట్లను నిర్లక్ష్యం చేయడంలో ఆంతర్యం
- ఫతేనగర్ మురుగుశుద్ధి ప్లాంట్‌ను సందర్శించిన కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్ ,సెప్టెంబర్ 25:** మూసీ సుందరీకరణ పేరుతో కుంభకోణం జరుగుతోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. దీని టెండర్లను పాకిస్థాన్ కంపెనీలకు కట్టబెడుతున్నారు. ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీరు మూసీ నదిలోకి వెళ్తోంది. 94 శాతం స్వచ్ఛమైన నీరు వెళ్తున్నప్పుడు మళ్లీ శుద్ధి ఎందుకని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టుకు రూ.లక్షన్నర కోట్లు ఖర్చు పెట్టే అవసరం ఉందా అని కేటీఆర్ ప్రశ్నించారు. తమ హయాంలో హైదరాబాద్‌ను మురికి నీటి రహిత నగరంగా మార్చాలనే గొప్ప లక్ష్యంతో మురుగు శుద్ధి కేంద్రంలను ప్రారంభించామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఫతేనగర్ మురుగు శుద్ధి కేంద్రంను ఆ పార్టీ నేతలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులతో కలిసి పరిశీలించారు. వీటి నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిస్తోందని విమర్శించారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని

వివరాలు 2లో



## కాంగ్రెస్ వైపు ఆర్.కృష్ణయ్య అడుగులు

**తొలి అక్షరం/హైదరాబాద్ ,సెప్టెంబర్ 25:** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు ఆర్.కృష్ణయ్యతో కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై ఇద్దరు నేతలు చర్చించినట్లు సమాచారం. వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా కొనసాగిన ఆర్.కృష్ణయ్య మంగళవారం తన పదవికి రాజీనామా చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో కృష్ణయ్యతో మల్లు రవి సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. **కాంగ్రెస్‌లోకి కృష్ణయ్య...** రాజ్యసభ మాజీ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కాంగ్రెస్‌లోకి చేరే అవకాశం ఉందని ఊహాగానాలు వెలువడుతున్నాయి. కుల గణన ఉద్యమాన్ని బలోపేతం చేయడానికే ఎంపీ పదవికి రాజీనామా చేయాలనే నిర్ణయం తీసుకున్నట్లు ఆర్.కృష్ణయ్య ప్రకటించిన సంగతి తెలిసిందే. బీసీ ఉద్యమం గ్రామ స్థాయికి చేరిందన్నారు. బీసీలకు రాజకీయ రిజర్వేషన్ల పెంపును సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## హైడ్రాకు మరింత బలగం

- 169 మందిని కేటయిస్తూ ఉత్తర్వులు

**తొలి అక్షరం/హైదరాబాద్ ,సెప్టెంబర్ 25:**

చెరువులు, నాలాల పరిరక్షణెళి ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రాకు సిబ్బందిని కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 169 మందిని హైడ్రా కోసం కేటాయించింది. ఇందులో సీఐ, ఎస్ఐ స్థాయి అధికారులు కూడా ఉన్నారు. హైడ్రా బుల్డోజర్లు మూసీ వైపు దూసుకెళ్లనున్నాయి. ఈ వారాంతంలో మూసీ ఆక్రమణల కూల్చివేతలపై హైడ్రా ఫోకస్ పెట్టింది. శని, ఆదివారాల్లో భారీగా మూసీ ఆక్రమణలను కూల్చివేయనున్నట్టు తెలుస్తోంది. ఆ రెండు రోజుల్లో కూల్చివేత లు పూర్తి చేసేలా హైడ్రా టార్గెట్ నిర్దేశిరచుకుంది. డే అండ్ నైట్ కూల్చివేతలు చేసేలా హైడ్రాకు అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేశారు. గోల్నాక, చాదర్‌ఘాట్, మూసారంబాగ్.. మూసి ఆక్రమణల కూల్చివేతలకు రంగం సిద్ధమైంది. ఈ క్రమంలో 1,350 మందికి హైడ్రా నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో ఇళ్లను హైడ్రా మార్క్ చేసింది. కాగా మూసీ నివాసితుల కోసం ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించింది. బుధవారం మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల పరిధిలో మూసీ నివాసితుల ప్రాంతాలకు కలెక్టర్లు వెళ్లనున్నారు. మూసీ ఆక్రమణల వివరాల సేకరణను రెవెన్యూ, హైడ్రా అధికారులు ప్రారంభించారు. వారం రోజుల్లో ప్రజలను ఒప్పించి ఇళ్లను ఖాళీ చేయించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాల్సిందే...

- లేకుంటే పార్లమెంట్ వేదికగా యుద్ధం తప్పదు
- లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ




**తొలి అక్షరం/జమ్మూ,సెప్టెంబర్25:** ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత జమ్మూ కశ్మీరుకు బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రతిపత్తిని కల్పించని పక్షంలో పార్లమెంట్‌లో ఇండియా కూటమి తన పూర్తి బలాన్ని ప్రదర్శించడమేగాక ఆందోళన చేపడతుందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రకటించారు. బుధవారం నాడిక్కడ పార్టీ అభ్యర్థుల తరఫున ఒక న్నికల ప్రచార సభలో రాహుల్ ప్రసంగిస్తూ 2019లో ఇదివరకటి రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించిన సమయంలో జమ్మూ కశ్మీరు ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. జమ్మూ కశ్మీరుకు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించాలన్న తన డిమాండును ఆయన పునరుద్ఘాటిస్తూ రాష్ట్ర హోదాను లాగేసుకుని ఒక రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్డం భారతదేశ చరిత్రలో ఎన్నడూ సంభవించలేదని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర హోదాను కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించని పక్షంలో పార్లమెంట్ ఉభయ సభలలో తమ ఇండియా కూటమి పూర్తి బలాన్ని ఉపయోగిస్తుందని, అవసరమైతే రోడ్లపైకి వస్తామని ఆయన హామీ ఇచ్చారు. లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా బయటి వ్యక్తులకు లబ్ది చేకూర్చేందుకే జమ్మూ కశ్మీరు నుంచి రాష్ట్ర హోదాను లాగివేశారని ఆయన ఆరోపించారు. లెఫ్టినెంట్ గవర్నర్ ఉన్నంత వరకు బయటి వ్యక్తులు లబ్ది పొందుతారని, స్థానికులను పక్కనపెడతారని రాహుల్ వ్యాఖ్యానించారు. జమ్మూ కశ్మీరును స్థానికులకు బదులుగా బయటి వ్యక్తులు నడిపించాలన్నది కేంద్రంలోని బిజెపి ఆలోచనగా ఆయన అభివర్ణించారు. రాష్ట్ర హోదా పునరుద్ధరణ మీ హక్కు.. మీ భవిష్యతు..అది లేకుండా జమ్మూ కశ్మీరు అభివృద్ధి సాధించలేదు అని రాహుల్ తెలిపారు. దేశంలోని మిగిలిన ప్రాంతాలలో చిన్న, మధ్యతరహా వ్యాపారాలపై ఒక క్రమపద్ధతిలో

వివరాలు 2లో

## లోతట్టు ప్రాంతాలపై దృష్టి పెట్టండి

- వరదనీరు నిలువకుండా చర్యలు తీసుకోండి - వర్షాలపై అధికారులను అప్రమత్తం చేసిన కమిషనర్



# మూసీ సుందరీకరణ పేరుతో కుంభకోణం

(మొదటి పేజీ తరువాయి)

కోరారు. తమ హయాంలో మొత్తం 31 ఎస్టీపీల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రూ.3,866 కోట్లతో మురుగునీటి శుద్ధి కార్యక్రమం ప్రారంభించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మూసీ సుందరీకరణ అంటోందని ఎద్దేవా చేశారు. దీని కోసమే రూ.వేలు, లక్షల కోట్లు అంటే అందరికీ అనుమానం వస్తోం దన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క అనేక అబద్దాలు చెప్పారని విమర్శించారు. ఎస్టీపీల పెండింగ్ పనులను ఈ ప్రభుత్వం త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రా పేరుతో పెద్దలకు ఒక న్యాయం, పేదలకు మరో న్యాయం జరుగుతోందని చెప్పారు. మరోవైపు కూకట్‌పల్లి ఎస్టీపీని కేటీఆర్, భారాస నేతలు పరిశీలించనున్నారు.

# మహిళలకు బతుకమ్మ చీరలు బంద్?

**- వాటి స్థానంలో ఒక్కొక్కరికి కానుకగా రూ. 500..**

**తొలి అక్షరం/హైదరాబాద్: సెప్టెంబర్ 25:** తెలంగాణలో బతుకమ్మ పండగ సందర్భంగా ప్రభుత్వం తరపున అందించే బతుకమ్మ చీరల పంపిణీ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఓ కీలక నిర్ణయం తీసుకున్న ట్టు తెలుస్తుంది.చీరల్లో నాణ్యత లేదని చాలామంది మహిళలు విమర్శిస్తున్న నేపథ్యంలో దీంతో ఇప్పుడు రేవంత్ రెడ్డి సర్కార్ ఈ సారి బతుకమ్మ పండగకు బతుకమ్మ చీరలు కాకుండా కొత్త కానుక ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఈసారి బతుకమ్మ చీరలకు బదులుగా రూ. 500 ఇవ్వాలని సంబంధిత వివరాలు కూడా పరిశీలిం చాలని ముఖ్యమంత్రి ఆదేశించారని సమాచారం. బతుకమ్మ పండగ అనేది తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పండగ. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్ప టికీ నుంచి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వస్తోంది. ఫ్రీ బస్సు, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రూ. 2500 మహిళల ఖాతాల్లో జమ చేయడం వంటివాటి పై కూడా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తోంది. అయితే మరో పది రోజుల్లో బతుకమ్మ పండగ మొదలుకానుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన చీరలకు బదులుగా ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు రూ. 500 నగదు ఇచ్చేందుకు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. రూ. 500 లేదంటే ఆపైనా అందించేందుకు కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. ఎందుకంటే గత ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరల్లో నాణ్యత కొరవ డిందనే వార్తల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది.

# మైన్ ఎక్సపో సందర్శించిన సింగరేణి సిఎండీ ఎన్ . బలరాం నాయక్, ఐఆర్‌స్




**తొలి అక్షరం/అమెరికా,సెప్టెంబర్ 25:** అమెరికా దేశం లాస్ వెగాస్‌లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద మైనింగ్ ప్రదర్శన ను"మినెక్సపో " సందర్శించిన సింగరేణి సిఎండీ బలరాం నాయక్ ఐ ఆర్ స్ , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరియు అధికారుల బృందం లాస్ వెగాస్ కన్వెన్షన్ సెంటర్‌లో సెప్టెంబర్ 24-26, 2024 వరకు ఈ ఈవెంట్ తాజా మైనింగ్ ఆవిష్కరణలు, సాంకేతికతలు మరియు యంత్రాలను ప్రదర్శించింది మరియు పరిశ్రమ నిపుణులతో నెట్‌వర్క్‌కు అవకాశాలను అందిస్తుంది (125 దేశాల నుండి 44,000 కంటే ఎక్కువ మంది నిపుణులు హాజరయ్యారు).ప్రపంచంలోని అతిపెద్ద మైనింగ్ పరికరాల తయారీదారుల సమ్మేళనం అయిన లాస్ వెగాస్‌లోని మైన్‌ఎక్సపొ వద్ద సెప్టెంబరు 24న మంగళవారం సింగరేణి సిఎండీ బలరాం నాయక్, ఉపముఖ్య మంత్రి పలు కంపెనీ ల ప్రతినిధులతో భేటీ అయ్యారు.

# కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్దరించాల్సిందే...

(మొదటి పేజీ తరువాయి)

దాడి జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వం అంబానీ, అదానీల కోసం పనిచేస్తోందని, వారికి మార్గాన్ని సుగమం చేసేందుకు జిఎస్‌టి, పెద్ద నోట్ల రద్దును ఆయుధాలుగా కేంద్రం ఉపయోగించిందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాన్ని మేక్ ఇన్ అదానీ కార్యక్రమంగా ఆయన అభివర్ణించారు. ఈ విధానం కింద అన్ని కాంట్రాక్టులను అదానీ కంపెనీకి కట్టబెడుతున్నారని రాహుల్ ఆరోపించారు. జమ్మూ కశీరుకు కేంద్ర స్థానమైన జమ్మూ వెన్నెముకను బిజెపి ప్రభుత్వం, లెఫ్టినెంట్ గవర్నర్ విరగ్గొడుతున్నారని ఆయన ఆరోపించారు.

# తెలంగాణను దేశంలోనే రోల్డ్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం

(మొదటి పేజీ తరువాయి)

నిరుద్యోగ తీవ్రతను గుర్తించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకా శాలు కల్పిస్తున్నామన్నారు. వెబ్ సైట్లో 30 లక్షల మంది నిరుద్యో గులు పేర్లు నమోదు చేసుకున్నారని, కానీ రాష్ట్రంలో 50 నుండి 60 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని వెల్లడించారు. ఉద్యోగాల భర్తీనిబాధ్యతగాతీసుకుని ఆచరణలో పెడుతున్నామని పేర్కొన్నారు.

**గత ప్రభుత్వ తీరు వల్ల...**

గత ప్రభుత్వ తీరు వల్ల రాష్ట్రంలో పదేళ్ల తర్వాత నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేసినంత మాత్రనా నిరుద్యోగ సమస్య తీరదన్నారు. అందుకే ప్రైవేట్ సెక్టార్ల కూడా యువతకు ఉపాధి కల్పించడంపై దృష్టిపెట్టామని చెప్పారు. ప్రస్తుతం పరిశ్రమలు, నిరుద్యోగులకు మధ్య గ్యాప్ ఉందని, ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని వివరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న స్కిల్ యూనివర్శిటీ ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తామని తెలిపారు.

**గంజాయి, డ్రగ్స్ పెడ్లర్‌గా విద్యార్థులు**

గంజాయి, డ్రగ్స్ తీసుకోవడమే కాకుండా వాటిని అమ్ముతూ పెడ్లర్‌గా మారుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి, డ్రగ్స్ తెలంగాణకు ప్రమాదకరంగా మారాయన్నారు. మాదక ద్రవ్యాలపై పోరాటంలో యువత ముందండాలని పిలుపునిచ్చారు. అసాంఘిక చర్యలకు యువత పాల్పడకుండా చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తున్నామన్నారు.

**నాణ్యత ప్రమాణాలు పాటించని కళాశాలలపై చర్యలు**

ప్రస్తుత ఇంజనీరింగ్ విద్యార్థులకు బేసిక్ నాలెడ్జి ఉండడం లేదని సీఎం అన్నారు. దీంతో ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారన్నారు. సరైన ప్రమాణాలతో విద్యా అందించాలని ఇంజనీరింగ్ కళాశాల యాజమానులకు సూచించారు. సరైన ప్రమాణాలు పాటించకపోతే కళాశాలలపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

# దసరాకు ఇందిరమ్మ కమిటీలు

**- విధివిధానాలు రూపొందించండి: రేవంత్**

**తొలి అక్షరం/హైదరాబాద్: సెప్టెంబర్ 25:** దసరా పండుగ నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. గ్రామ/ వార్డు, మండల/ పట్టణ, నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటుకు విధివిధినాలు ఒకట్రెండు రోజుల్లో రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించా రు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని ముఖ్యమంత్రి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన నుంచి ఇతర రాష్ట్రాలు లక్షల సంఖ్యలో గృహాలు మంజూరు చేయించుకుంటే ఈ విషయంలో తెలంగాణ వెనుకబడి ఉందని, ఈ దఫా కేంద్రం మంజూరు చేసే గృహాల్లో గరిష్ట సంఖ్యలో రాష్ట్రానికి ఇళ్లు సాధించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పీఎంఏవై కింద రాష్ట్రానికి రావల్సిన బకాయిలు రాబట్టాలని సీఎం



సూచించారు. కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సమాచారం వెంటనే ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో డాటాను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సీఎం అన్నారు.పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తే ఇంజినీరింగ్ సిబ్బంది సమస్య ఎదురయ్యే పరిస్థితి ఉంటుందని అధికారులు తెలపగా అవసరమైతే ఔట్‌సో ర్సింగ్ పద్ధతిన నియామకాలు చేపట్టాలని ముఖ్యమంత్రి అన్నారు. రాజీవ్ స్వగృహలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లు, ఇళ్లు వేలం వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఏళ్ల తరబడి వృథాగా ఉంచడం సరికాదని, వెంటనే వేలానికి రంగం సిద్ధం చేయాలన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తయినా వాటిని ఎందుకు అప్పగించలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అర్హులకు ఆ ఇళ్లను అప్పగించాలన్నారు. హైదరాబాద్ నగరంలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లకు మౌలిక వసతులు కల్పించి, వాటికి అర్హులైన లబ్ధిదారులకు అప్పగించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్, తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ ఎండీ వి.పి.గౌతమ్, అధికారులు పాల్గొన్నారు.

# బ్యాంకింగ్, ఫైనాన్స్, బీమా రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాలు: మంత్రి శ్రీధర్ బాబు

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 25:** రానున్న కొద్ది సంవత్సరాల్లో బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్ రంగాల్లో ఐదు లక్షల మంది శిక్షణ పొందిన అభ్యర్థుల అవసరం ఉంటుందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ ఖాళీల భర్తీకి నైపుణ్యం కలిగిన వారిని తయారు చేయగలిగితే రాష్ట్రంలో భారీగా ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు. బుధవారం రోజున మాసబ్ ట్యాంక్ లోని ఫైన్ ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన బిఎస్ ఐ ఎస్ బిఎఫ్ ఎస్సై -బ్యాంకింగ్, ఫైనాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్) నైపుణ్య శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రసంగించారు. గత పదేళ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏనాడు నిరుద్యోగ యువత ఆకాంక్షలను గుర్తించలేకపోయిందని ఆయన ఎద్దేవా చేసారు. సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి విద్యార్థులు, యువతకు ఉపాధి కల్పించడంపై దృష్టి సారించామని శ్రీధర్ బాబు తెలిపారు. 5-6 నెలల పాటు ప్రభుత్వ యంత్రాంగం అంతా శ్రమించి ఈ శిక్షణ కోర్సుకు రూపకల్పన చేసిందని వెల్లడించారు. ఇంజనీరింగ్, ఐటీ, మెడిసిన్ లాంటి కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు బాగానే ఉన్నా బిఎ, బికాం, బిఎస్సీ లాంటి డిగ్రీ పూర్తి చేసిన వారికి ఉపాధి అవకాశాలు చాలా తక్కువ ఉన్నాయని ఆయన అన్నారు. వీరితో పాటు ఇంజనీరింగ్ చదివినా అవకాశాలు దక్కని వారిని దృష్టిలో పెట్టుకుని నైపుణ్య శిక్షణ కోర్సుకు రూపల్పన చేసినట్టు వివరించారు. తాను ఎక్విప్ అనే సాంకేతిక శిక్షణ అందించే సంస్థను సంప్రదించినప్పుడు వారు సానుకూలంగా స్పందించడం ఉత్సాహాన్నిచ్చిందని వెల్లడించారు. సామాజిక బాధ్యత కింద ఎక్విప్ రూ.2.5 కోట్ల వ్యయంతో ఏటా పదివేల మందికి ఉచితంగా ట్రెయినింగ్ ఇవ్వడానికి ముందు కొచ్చిందని తెలిపారు. డిగ్రీ, ఇంజనీరింగ్ కోర్సుల ఆఖరి సంవత్సరంలో ఆరు నెలలపాటు క్షేత్ర



స్థాయిలో పనిచేస్తూ శిక్షణ పొందే అవకాశాన్ని కల్పించడానికి పలు బ్యాంకింగ్, ఫైనాన్స్ , ఇన్సూరెన్సు సంస్థలు సంసిద్ధత తెలిపాయని వెల్లడించారు. దీని వల్ల చదువ పూర్తయి డిగ్రీ పట్టా చేతికి అందిన వెంటనే ఉద్యోగావకాశాలు దొరుకుతాయని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాధి మార్గాలను అందిపుచ్చుకోవాలని శ్రీధర్ బాబు హితవు చెప్పారు..

# కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కొనసాగిన విచారణ

**- ఆర్థిక అవకతవకలకు ఎవరు బాధ్యులని ప్రశ్నలు**

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 25:** కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఆర్థిక స్థోమత, క్రమశిక్షణ వైఫల్యానికి ఎవరు బాధ్యత వహిస్తారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. అధికారులను ప్రశ్నించింది. కమిషన్ ముందు కాళేశ్వరం కార్పొరేషన్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకట అప్పారావు, చీఫ్ అకౌంట్ ఆఫీసర్ పద్మావతి, డైరెక్ట్ ఆఫ్ వర్క్స్ అకౌంట్ చీఫ్ ఫణిభూషణ్ శర్మ బుధవారం హాజరయ్యారు. గతంలో దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా కమిషన్ వారిని ప్రశ్నించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు నిధుల సేకరణ, బిల్లుల చెల్లింపు తదితర అంశాలపై ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్.. కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు, సిబ్బంది, ఉద్యోగుల జీతాలు, చెల్లింపులపై ఆరా తీశారు. కార్పొరేషన్ ద్వారా రుణాలు తీసుకొని బిల్లులు వెంటనే చెల్లించకుండా బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినట్లు వెంకట అప్పారావు కమిషన్‌కు తెలిపారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ ద్వారా వచ్చిన మొత్తాన్ని కార్పొరేషన్ నిర్వహణ కోసం వాడినట్లు చెప్పారు. కార్పొరేషన్ ట్రేడింగ్ బ్యాలెన్స్ అకౌంట్స్ ప్రతి సంవత్సరం తనిఖీ చేస్తారా? రుణాలు ఎవరి ఆదేశాల మేరకు తీసుకున్నారని కమిషన్ ప్రశ్నించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు, కార్పొరేషన్ బోర్డు ఆమోదం తర్వాత రుణాలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. రుణాలు తీసుకున్న తర్వాత కార్పొరేషన్‌కు ఏమైనా ఆస్తులు వచ్చాయా? అని కమిషన్ ప్రశ్నించగా.. ప్రస్తుతం ఎలాంటి ఆదాయం లేదని, ఆస్తులు రాలేదని అధికారులు బదులిచ్చారు. బిల్లుల చెల్లింపుల నిబంధనల ప్రకారమే జరిగాయని చెప్పారు. కాగ్ నివేదిక గురించి అకౌంట్స్ అధికారులను జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నలు అడిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు బిల్లుల చెల్లింపు విషయంలో కాగ్ నివేదికతో అంగీకరిస్తారా? అని అడగ్గా.. ఆడిట్ రిపోర్ట్ ఆధారంగా కాగ్ నివేదిక ఇచ్చిందని అధికారులు తెలిపారు. ఆర్థిక స్థోమత, క్రమశిక్షణా వైఫల్యం విషయంలో తాము స్పందించలేమని చెప్పారు. చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ పద్మావతి కమిషన్ అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా దాటవేశారు. పలు ప్రశ్నలకు తనకు సంబంధం లేదు, తెలియదు, చెప్పలేను అని సమాధానం ఇచ్చారు. చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్‌గా ఉండి తెలియదంటే ఎలా?ఖజానాపై అంత భారం పడుతుంటే పట్టింపు లేదా అంటూ ఆమెపై కమిషన్ అసహనం వ్యక్తం చేసింది.



# లోతట్టు ప్రాంతాలపై దృష్టి పెట్టండి

**- వరదనీరు నిలువకుండా చర్యలు తీసుకోండి**

**- వర్షాలపై అధికారులను అప్రమత్తం చేసిన కమిషనర్**

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 25:** వర్షాలతో లోతట్టు ప్రాంతాల్లో వరద నిలువకుండా చర్యలు చేపట్టాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి అధికారులను ఆదేశించారు. అడిషనల్, జోనల్ కమిషనర్లు, వివిధ విభాగాల హెచ్‌వోడీలతో ఆమె టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాల సమయంలో నీరు నిలిచే చోట శాశ్వత పరిష్కారం చూపాలని, ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అవసరమైన ప్రతిపాదనలు తయారు చేసి నివేదిక అందజేయాలని సూచించారు. విద్యుత్ కనెక్షన్ కమర్షియల్‌గా ఉండి, రెసిడెన్షియల్ ట్యాక్స్ చెల్లిస్తున్న యజమానులకు నోటీసులు జారీచేసి ట్యాక్స్ రివిజన్ చేపట్టాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారికి పెద్ద మొత్తంలో జరిమానాలు విధించాలని ఆదేశించారు. మరో సమీక్షలో నగరంలో కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. వైద్యారోగ్యశాఖ సమన్వయంతో చర్యలు తీసుకోవాలని..యాంటీ లార్వల్, ఫాగింగ్ విస్తృతం చేయాలని పేర్కొన్నారు.వర్షాల నేపథ్యంలో కమిషనర్ ఎల్బీనగర్ జోన్‌లోని పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు. శానిటేషన్ నిర్వహణ, రోడ్లపై పాట్‌హోల్స్ తదితర వాటిని పరిశీలించారు. సరూర్‌నగర్ నుంచి ఎల్బీనగర్, నాగోల్ రోడ్ మీదుగా ఉప్పల్ భగాయత్, ఉప్పల్ స్టేడియం రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించి రోడ్డు మరమ్మతులు, శానిటేషన్‌పై తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.



## విద్యార్థులు బోళ్ల మహేష్,అన్వేష్ల కుటుంబాన్ని పరామర్శించిన ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్ రెడ్డి



**తొలి అక్షరం/దంతాలపల్లి, సెప్టెంబర్ 25:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దంతాలపల్లిలో చదువుతున్న బోళ్ల మహేష్, అన్వేష్ ల తండ్రి మరణించగ పాఠశాల ప్రధానోపాధ్యాయులుపి వేణుమాధవ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఉపాధ్యాయులు సురేందర్ గుప్తా, వేణుగోపాల్, మధుకర్ , రాములు,యాకన్న,రవికవిత,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి.....

**- జిల్లా కలెక్టరేట్ ఆఫీస్‌లో తోరూర్ మున్సిపాలిటీ మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష....**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ), సెప్టెంబర్ 25:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మున్సిపాలిటీ, పెద్దవంగర, తొర్రూరు, మండలాల అభివృద్ధి ,వివిధ ప్రజా సమస్యలపై మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ గారిని కలిసి క్షుణ్ణంగా చర్చించిన పాలకుర్తి శాసనసభ్యురాలు హనుమాన్ల యశస్విని ఝాన్సీ రెడ్డి వారి వెంట తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర దొంగరి శంకర్ బిజ్జల అనిల్ తునం శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ డైరెక్టర్,సీనియర్ నాయకులు చల్లా యాదగిరి మృతి పట్ల సంతాపం



**తొలి అక్షరం/నర్సంపేట, సెప్టెంబర్ 25:** నల్లబెల్లి మండలం గుండ్ల పహాడ్ గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్ సొసైటీ డైరెక్టర్,సీనియర్ నాయకులు చల్లాయాదగిరి మృతి పట్ల సంతాపాన్ని సీనియర్ నాయకులు చల్లా యాదగిరి మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అనంతరం శోక సంద్రంలో ఉన్న చల్ల యాదగిరి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.మండల పార్టీ అధ్యక్షులు పిఎస్ఎస్ చైర్మన్ డైరెక్టర్, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు,మండల నాయకులు, క్లస్టర్ బాధ్యులు పాల్గొన్నారు

## ఇనుగుర్తి మండలం ఎంఈఓగా రూపా రాణి

**తొలి అక్షరం/ఇనుగుర్తి, సెప్టెంబర్ 25:** మహబూబాబాద్ జిల్లాలో కొత్తగా ఏర్పడిన ఇనుగుర్తి మండలాని కి ఎంఈఓ గా అనుకుర్తి జడ్పీహెచ్ఎస్ కు చెందిన ప్రధానోపాధ్యాయురాలు రూపారాణి బుధవారం మండల విద్యాశాఖ అధికారిగా సంబంధిత పాఠశాలలో అదనపు బాధ్యతలు స్వీకరించారు.ఈ మేరకు ఆమెకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నుంచి ఉత్తర్వులు అందాయి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరి సహకారంతో మండలంలో విద్యావ్యవస్థ బలోపేతానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.స్థానిక హై స్కూల్ లో ఉపాధ్యాయ తపస్ సంఘం శాలువాతో ఘనంగా సన్మానం చేసింది. కార్యక్రమంలో టీపియూఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాగి సోమనర్సయా చారి, మండల అధ్యక్షులు సామల రమేష్,జిల్లా కోశాధికారి బొంగోని బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# మచ్చర్ల స్టేజీ వద్ద 187 కిలోల గంజాయి పట్టివేత

**- రెండు కార్లు సీజ్.. నలుగురిపై కేసు నమోదు**

**-పట్టుకున్న సరుకు విలువ రూ.46.76లక్షలు**

**- వివరాలు వెల్లడించిన జిల్లా డీఎస్పీ తిరుపతి రావు**






**తొలి అక్షరం/మహబూబాబాద్ (గూడూరు), సెప్టెంబర్ 25:** గూడూరు మండలంలోని మచ్చర్ల వద్ద రెండు కార్లలో తరలిస్తున్న 187 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు తెలిపారు. కార్లు సీజ్ చేసి నలుగురిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. గూడూరు పోలీస్ స్టేషన్లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు. స్థానిక పోలీసులకు ఎండు గంజాయి గూడూరు మీదుగా హైదరాబాద్కు తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో నర్సంపేట- మహబూబాబాద్ 365 జాతీయ రహదారి మచ్చర్ల స్టేజీవద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. అటువైపుగా వస్తున్న రెండు కార్లను ఆపి తనిఖీ చేయగా, అందులో 187 కిలోల ఎండు గం జాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఒడిస్సా రాష్ట్రానికి చెందిన మల్కనగిరి జిల్లా కలిమెల మండలం పులిమేటలకు చెందిన మండల నరేష్, ఇదే జిల్లాకు చెందిన బాపన్, చత్తీస్ ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లా కుమ్మరాస్కు చెందిన రాహుల్ మజుందార్, ఇదే రాష్ట్రానికి చెందిన రాయ్పూర్ జిల్లా ఖేదురంకు చెందిన హరీష్ యాదవ్ ముఠాగా ఏర్పడి గంజాయిని తరలిస్తున్నారని తెలిపారు. ఒడిస్సా నుంచి భద్రాచలం, ఇల్లందు, మీదుగా మహబూబాబాద్, గూడూరు నుంచి హైదరాబా ద్కు తరలిస్తున్న క్రమంలో పక్కాసమాచారం మేరకు గూడూరు పోలీసులు మచ్చర్ల స్టేజీ వద్ద వాహనాల తనిఖీలో పట్టుకున్నట్లు చె ప్పారు. సుమారు గంజాయి విలువ రూ.46,76,000 ఉంటుందని తెలిపారు. గంజాయి తరలిస్తున్న వారిలో మండల నరేష్, రాహుల్ మజుందార్, హరీష్ యాదవ్ను అదుపులోకి తీసుకోగా- బాపన్ అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు వివరించారు. వారి వద్ద నుంచి మూడు సెల్ఫోన్ల ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి పెద్దమొ త్తంలో గంజాయిని పట్టుకున్న గూడూరు సీఐ కోట బాబురావు. ఎస్సై గిరిధర్రెడ్డి, సిబ్బంది బిచ్యానాయక్, కుమారస్వామి, రాజేష్ ప్రణీత్, అమృలను డీఎస్పీ పెళ్ళి తిరుపతిరావు అభినందించారు. నార్కోటిక్ డీఎస్పీ సైదులు, సీఐలు సురేష్, రవీందర్ పాల్గొన్నారు.

## పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ గొప్ప స్ఫూర్తి ప్రదాత....

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి.....**



**తొలి అక్షరం/తోరూర్ రూరల్, సెప్టెంబర్ 25:** బీజేపీ పూర్వపు జనసంఘ్ వ్యవస్థాపకుడు పండిట్ దీనధయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఈరోజు బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు 'మెగా మెంబర్ షిప్ డ్రైవ్ ' నిర్వహించడం జరిగింది.బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు అని , ప్రజల్లో బీజేపీ పట్ల సానుకూల వాతావరణం ఉందని,విశేష స్పందన లభిస్తోంది అని తెలిపారు.బీజేపి జనసంఘ్ వ్యవస్థాపకుడు స్వర్గీయ పండిట్ దీనధయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఈరోజు ధేశ వ్యాప్తంగా బీజేపీ శ్రేణులు ప్రతీ బూత్ లో విస్తృతంగా పర్యటించి ప్రతీ బూత్ లో వంద మందిని సభ్యులుగా చేర్పించాలని జాతీయ పార్టీ నిర్ణయించింది అని తెలిపారు.పాలకుర్తి నియోజక వర్గంలో బీజేపీ శ్రేణులు ఉత్సాహంగా సభ్యత్వ నమోదు లో పాల్గొని జిల్లాలో అత్యధిక సభ్యత్వ నమోదు చేయించేందుకు కంకణబద్దులై కష్టపడి పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్ బీజేపీ పైండ్ల రాజేష్,కాగు నవీన్,రాయపురం రాజకుమార్ , గట్టు రాంబాబు,చెన్నోజు విజయ్ కుమార్, పప్పుశెట్టి సంతోష్, కుమ్మరికుంట్ల శివ,నూకల నవీన్, విష్ణు వర్ధన్ చారి, నడిగడ్డ సందీప్, శీలం శ్రీనాథ్, భాస్కరా చారి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## 'హరివిల్లు'తో విదార్థుల్లో ఉత్సాహం

**-ఎంఈఓ ఎం శ్రీదేవి, -కాంప్లెక్స్ హెచ్ఎం పి వేణుమాధవ్ రెడ్డి**





**తొలి అక్షరం/దంతాలపల్లి, సెప్టెంబర్ 25:** హరివిల్లు కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో అమలు చేసి విద్యార్థుల్లో ఉత్సాహం నింపాలని మండల ఎడ్యుకేషన్ అధికారి ఎం శ్రీదేవి అన్నారు. మండలంలోని ఉపాధ్యాయులకు రెండు రోజులుగా హరివిల్లు' పై జాయ్ ఫుల్ లెర్నింగ్ పేరిట జరుగుతున్న శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి పాఠశాల సమయ సారిణీలో హరివిల్లుకు ఉదయం ముప్పై నిమిషాల సమయం కేటాయించాలన్నారు. విద్యార్థుల్లో ఆసక్తి పెరిగి చదువులో మంచి ఫలితాలు వస్తాయన్నారు. దంతాలపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం వేణుమాధ రెడ్డి, మాట్లాడుతూ హరివిల్లు ప్రోగ్రాం ద్వారా విద్యార్థుల్లో పాఠశాల వైపు ఆసక్తిని కలిగించేటట్లు చేయవచ్చన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ప్రశస్త్ ఆప్ డౌన్లోడ్ చేసుకొని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎంఈఓ బాధ్యతలు చేపట్టిన ఎం శ్రీదేవి ని ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు సన్మానించారు. అదేవిధంగా జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన దాట్ల పాఠశాల ఉపాధ్యాయుడు చింతల సురేష్,బొడ్లడ పాఠశాల ఉపాధ్యాయులు రాంబాబుని ఎంఈఓ మరియు కాంప్లెక్స్ ఉపాధ్యాయులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్పీలు చింతల సురేష్,మధుసూదన్, సిఆర్పీలు మురళీ,ప్రవీణ్, వివిధ ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలి: ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్



**తొలి అక్షరం/మహబూబాబాద్, సెప్టెంబర్ 25:** ఈ నెల 28.09.2024 తేదీన జిల్లా కోర్ట్ లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉన్నదని కావున జాతీయ లోక్ అదాలత్ లో సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసుల పై న్యాయ స్థానాల చుట్టూ తిరగకుండా కేసుల పరిష్కారం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ సూచించారు. అలాగే జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడే అవకాశం ఉన్న కేసులను లిస్ట్ అవుట్ చేసుకోవాలని, రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాల వారిని పిలిపించి చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండే వారు ఎప్పుడూ కలిసి మెలిసి ఉంటారు కాబట్టి రాజీ మార్గమే రాజ మార్గమని వారికి అర్థమయ్యే విధంగా తెలపాలని జిల్లా సిబ్బందికి సూచించారు. అలా లిస్ట్ అవుట్ చేసిన కేసులలో అన్ని కేసులు రాజీ పడేటట్లు ప్రతి కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్స్ మరియు కోర్ట్ కానిస్టేబుళ్లు మరియు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. అలాగే న్యాయశాఖ అధికారులతో సమన్వయం ఏర్పరచుకొని విధులు నిర్వహించాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ లో సాధ్యమైనంత వరకు ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ కుదిరేలా చూడాలని అన్నారు. కోర్టు విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి రాజీ కాదగ్గ కేసులలో రాజీ శాతం పెంచాలని సూచించారు. కోర్ట్ ఆవరణలో ఈ నెల 28.09.2024 నాడు జాతీయ లోక్ అదాలత్ నిర్వహింపబడుతుందని అన్నారు.కావున ఈ అవకాశాన్ని రాజీ కాదగ్గ కేసులు ఉన్నవారు సద్వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌లు పంపిణీ










**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ), సెప్టెంబర్ 25:** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో పట్టణ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్, మండలంలోని చర్లపాలెం పాఠశాలలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించిన 12 కంప్యూటర్ ల్యాబ్ లను బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, తొర్రూరు ప్రధానోపాధ్యాయులు జిల్లా లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో వెనుకబడిన విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. విద్యార్థులు కంప్యూటర్పై అవగాహన కలిగి ఉండాలని కోరారు.కార్పొరేట్ స్థాయిలో కంప్యూటర్ నేర్పించేందుకు రెండు పాఠశాలలో 12 కంప్యూటర్ ల్యాబ్ లను అందించిన 850 మంది విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ కల్పించేందుకు కృషిచేసిన బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ చైర్మన్ కృష్ణ పాడిశేటి గారికి విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఫణికుమార్ సింహాద్రి, ప్రముఖ వ్యాపారవేత్త, ఫౌండేషన్ సభ్యుడు అమూల్య రెడ్డి,ప్రముఖ ఆహార నిపుణులు ఉత్తర శ్రవణ్, ఫౌండేషన్ కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ వంశీ కచం,బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ మేనేజర్ జిడ్డు సూర్య,టిపిసిసి మాజీ సభ్యుడు నిరంజన్ రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,నరేందర్ రెడ్డి, నాగి రెడ్డి. మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య,వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.ద


# జిల్లాలోని మీ సేవా కేంద్రాల్లో ఎలాంటి సాంకేతిక సమస్యలు లేవు

**- ఎస్డిసి సర్వర్ సమస్య పరిష్కారం - ఈ మీసేవ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్25:** గత కొన్ని రోజుల నుంచి ఎస్డిసి సర్వర్ సమస్య వల్ల, మీసేవ సర్వీసెస్ లో సాంకేతిక సమస్యలు వచ్చాయి.రెవెన్యూ కార్యాలయంలో మీసేవ నిర్వాహకులు దరఖాస్తుదారులు ఇబ్బందులకు గురి అయ్యారని, జూలై 10 నుండి సెప్టెంబర్ 12 మధ్య తేదీలలో వివిధ సర్టిఫికెట్ ల కోసం అప్‌లోడ్ చేసిన డాక్యుమెంట్‌లకు మీసేవ యాక్సెస్‌పై సాంకేతిక సమస్య ప్రభావం చూపిందని దీని వలన పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్‌ల బ్యాక్‌లాగ్ ఏర్పడిందని అట్టి సమస్య పరిష్కరించబడినదని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.దీన్ని పరిష్కరించడానికి ఈఎస్డి మీసేవ పెండింగ్‌లో ఉన్న అన్ని అప్లికేషన్‌లను మీ సేవ కేంద్రం ఆపరేటర్స్ లాగిన్‌లకు తిరిగి పంపించటం జరిగిందని దరఖాస్తుదారులకు సూచనలతో కూడిన సమాచారాన్ని ఎస్ఎంఎస్‌రూపంలో పంపించటం జరిగిందని దరఖాస్తుదారులు ఎక్కడైతే మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకున్నారో అక్కడి మీసేవ కేంద్రానికి వెళ్లి సంబంధిత పత్రాలతో అప్లోడ్ చేయించుకోవాలని మీ సేవ ఆపరేటర్లు లు తప్పనిసరిగా పత్రాలను మళ్లీ అప్‌లోడ్ చేసి సమర్పించాలని సంబంధిత అధికారులు సమర్పించిన దరఖాస్తులను సమీక్షించి వాటిని ఆమోదిస్తారన్నారు. పునఃసమర్పణకు ఎటువంటి ఛార్జీలు ఉండవని సెప్టెంబర్ 13, 2024 తర్వాత దరఖాస్తులు సాధారణంగా ప్రాసెస్ చేయబడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా మీసేవ అధికారి ప్రశాంత్ మరియు టీ.జి. ఆన్లైన్ ఉమ్మడి జిల్లా డిస్ట్రిక్ మేనేజర్ దుర్గం రాకేష్ తో కలిసి జిల్లాలోని నెల్లికుదురు మరియు తొర్రూరు మండలాల లోని మీసేవ కేంద్రాలలో ఆపరేటర్లు నిర్వహిస్తున్న ధరఖాస్తుల అప్ లోడ్ ప్రక్రియను పరిశీలించారు. అదే విధంగా ఈఎస్డి మీసేవ నిర్ణయించిన రుసుం కంటే అధిక రుసుం తీసుకోకూడదని హెచ్చరించారు.













# రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశానికి బయలుదేరిన బీసీ నాయకులు

**- కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా సమగ్ర కులగణన**

**- బీసీ రిజర్వేషన్ల పెంపు జరగాలి - బీసీ సంఘ అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



**తొలి అక్షరం/నర్సంపేట, సెప్టెంబర్ 24:** హైదరాబాద్ లోని బేగంపేటలో ఉన్న హోటల్ టూరిజం ప్లాజాలో బుధవారం జరుగుతున్న బీసీల రాష్ట్ర స్థాయి సమజాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం జరిగిన బీసీల రాష్ట్ర స్థాయి సమావేశానికి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలోని వివిధ మండలాలతో పాటు నర్సంపేట నియోజకవర్గం నుండి బీసీ లు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్జ మాట్లాడుతూ హైద్రాబాద్ లోనీ బేగంపేట టూరిజం ప్లాజా హోటల్ లో బీసీఏ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీల రాష్ట్రస్థాయి సమావేశానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసిసి) అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు ముఖ్య అతిథులుగా హాజరు అవుతున్నారని డ్యాగల శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన చేపట్టి స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచాలనే ప్రధాన డిమాండ్ తో ఈనెల 25న చలో హైదరాబాద్ కు పిలుపునివ్వడంతోవిషయం తెలుసుకున్న పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బీసీ సంఘం నాయకులతో చర్చించి చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని వాయిదా వేయాలని కోరడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర బీసీ ప్రజానీకానికి సెప్టెంబర్ 25 న జరిగే కులగనన మార్చ్ ను బీసీల రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంగా మార్చడం జరిగిందని జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారని అన్నారు. అత్యంత కీలకంగా జరిగే ఈ సమావేశానికి రాష్ట్రంలోని బీసీ మేధావులు, వివిధ బీసీ సంఘాల నేతలు, కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పాల్గొనాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు వరంగల్ జిల్లాలోని పలు మండలాలతో పాటు నర్సంపేట నియోజకవర్గం నుండి బీసీ నాయకులు హైదరాబాద్ కు వెళ్లడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బీసీ లకు మాట ఇచ్చిన విధంగా తెలంగాణ రాష్ట్రంలో కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా సమగ్ర కులగణన బీసీ రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని డ్యాగల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కురిమిళ్ల రమేష్, గీసుగొండ మండల నాయకులు కర్ణకంటి గణేష్ చారి నాయకులు నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, కలకొండ సత్యం, నెక్కొండ మండల నాయకులు మర్రి క్రాంతి కుమార్, దుగ్గొండి మండల నాయకులు కొలిపాక సుధాకర్, వీరకోటి, వీరభద్రయ్య, సునీల్, సంపత్ లతో పాటు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# "జర్నలిస్టు అశోక్"కు పదవి రావటంపట్ల పులకించినా పురిటిగడ్డ..!!

**- పురిటి గడ్డపై పౌర సన్మానం పొందిన బొడ్డు అశోక్..**

**- నైనాలకు దక్కిన గౌరవంగా భావిస్తు అభినందించిన గ్రామస్తులు..**



**తొలి అక్షరం/నెల్లికుదురు, సెప్టెంబర్ 25:** సీనియర్ జర్నలిస్టు బొడ్డు అశోక్ కు మీడియా రంగంలో రాష్ట్రస్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల తన స్వగ్రామమైన నైనాల గ్రామం పులకించి పోయింది. ఇటీవల డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన బొడ్డు అశోక్ కు అయన సొంత గ్రామం నైనాల లో పౌర సన్మానం పొందారు. బుధవారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో గ్రామానికి చెందిన వివిధ రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాల నేతలు,స్నేహితులు, గ్రామస్తులంతా ఏకమై అశోక్ ను శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ.. మారుమూల నిరుపేద కుటుంబంలో జన్మించి, దశాబ్దాల కాలంగా జర్నలిస్టుగా పనిచేస్తూ ప్రజా సమస్యల ఎన్నో వెలికి తీశారని అన్నారు. డిజిటల్ మీడియా రంగాల్లోకి అరగ్రేటం చేసి ఆ యూనియన్ కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం మా గ్రామానికి తక్కిన అరుదైన అవకాశం గా భావిస్తున్నామని అన్నారు. అశోక్‌ను స్నేహితులు బంధువులు అభిమానులు శుభాకాంక్షలు తెలియ జెసి అభినందించారు. **జే ఎం ఎం ఆధ్వర్యంలో "అశోక్"కు సన్మానం..** జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతిభవనంలో సీనియర్ జర్నలిస్టు బొడ్డు అశోక్ ను ఘనంగాసత్కరించారు. ఈసందర్భంగామాల మహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ మాట్లాడుతూ. డిజిటల్ మీడియా విప్లవాన్ని ముందుకు తీసుకుపోయేందుకు అశోక్ ఎంతో కృషి చేశారని అన్నారు. అంచలంచలుగా ఎదిగి తగిన గుర్తింపు సంపాదించాలని ఆకాంక్షించారు. సంఘ మండల బాద్యులు కారం ప్రశాంత్ నాయకులుబాణాల సంజీవ వెంకన్న వెంకటయ్య గార రామచంద్రు వెంకన్న నరసయ్య సమయ్య అనిల్ అమిన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద యువకుడు పరశురాములు వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం

**- పాలకుర్తి నియోజకవర్గ జనసేన పార్టీ తరపున 25 వేల రూపాయలు ఆర్థిక సాయం - పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి వెల్తూరి నగేష్.....**





**తొలి అక్షరం/తోరూర్ రూరల్, సెప్టెంబర్ 25:** పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి వెల్తూరి నగేష్ నిరుపేద కుటుంబానికి ఆపద ఉందని తన కార్యకర్తల ద్వారా తెలుసుకొని జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర మహిళ నాయకురాలు సామల స్వాతి రెడ్డి కి ఫోన్ కాల్ చేసి విషయం తెలుపగానే ఆ కుటుంబానికి తన వంతు సహాయంగా 15 వేల రూపాయలు వైద్య ఖర్చులు అందజేశారు, అదేవిధంగా నియోజకవర్గ ఇన్చార్జి వెల్తూరి నగేష్ తొర్రూరు మండల జనసేన పార్టీ నాయకుల సహాయార్థం వచ్చిన 10000 రూపాయలు మరియు సామల స్వాతి రెడ్డి ఇచ్చిన 15000 మొత్తం కలుపి 25 వేల రూపాయలు నియోజకవర్గ ఇన్చార్జి వెల్తూరి నగేష్ చేతుల మీదుగా పరుశరాములు తల్లిదండ్రులకు అందజేయడం జరిగింది.

# శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం... ఆందోళనలో విద్యార్థులు..!!

**- కూల్చివేయక పోతే పెను ప్రమాదం తప్పదు...**



**తొలిఅక్షరం/నెల్లికుదురు, సెప్టెంబర్25:** పాఠశాలకు అధికారులు,ప్రజా ప్రతినిధులు వస్తున్నారు,చూస్తున్నారు పోతున్నారు,తప్పఆశిథిలావస్థ కు చేరిన భవనంను ఏమి చేయాలో ఎవరికి పట్టింపు లేదని, ఎప్పుడు కూలిపోయిపెను ప్రమాదం సంభవిస్తుందో, ఇటు విద్యార్థులు ఆటు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల భవనం గత 40 ఏండ్ల క్రితం నిర్మించినటువంటి ఆ పాఠశాల భవనంనేడు అది శిథిలావస్థకు చేరుకొని ఎప్పుడు కూలుతుందో ఎవరికి తెలియని పరిస్థితి,ప్రాథమికోన్నత పాఠశాల భవనంను చూసి సర్కార్ బడికి పిల్లలను పంపించడానికి తల్లిదండ్రులు భయాడుతున్నారు. ఎందుకంటే పాఠశాలలోని ఒక భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి పై నుండిపెచ్చులురాలుతున్నాయి. ఏనాడో 40 సంవత్సరాల క్రితం ఒకే గదితో ప్రాథమిక విద్య ప్రారంభమైన ఈ గది పూర్తిగా సున్నం, కర్రతో నిర్మితమై వర్షం కురిసినప్పుడు, వర్షం నీళ్లు రావడం వల్ల గోడలు పూర్తిగా నాని గోడలు ఎప్పుడు కూలిపోతాయని,పిల్లలు భయంతో జంకుతూన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ప్రభుత్వం స్పందించి ఈ పూర్తిగా శిథిలావస్థ పరిస్థితిలో ఉన్న భవనాన్ని కూల్చివేసి కొత్త భవనాన్ని నిర్మించాలని పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు కోరుచున్నారు.

# అసంబద్ధమైన జిఓ 25ని ఉపసంహరించాలి..

**- కాలం చెల్లిన రేషనలైజేషన్ జి. ఓ. 25లోని నిబంధనలు సవరించాలి...**

**- పేదల బడుల మూసివేతకు నడుం కట్టిన ప్రభుత్వం..**

**- టీపీటీఫ్ మండల ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్..**



**తొలి అక్షరం/నెల్లికుదురు, సెప్టెంబర్ 25:** అసంబద్ధమైన టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులు జి. ఓ.25 ని ఉపసంహరించుకోవాలని టీ పి టీ ఫ్ మండల ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం జి. ఓ.నెంబర్.25 ను ఉపసంహరించాలని బుదవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెల్లికుదురులో నిర్వహిస్తున్న కాంప్లెక్స్ సమావేశంలో టి పి టి ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వచించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లో 11 మంది పిల్లలున్న చోట ఇద్దరు ఉపాధ్యాయులు, 60 మంది ఉన్న చోట కూడా ఇద్దరే ఉపాధ్యాయులను ఉంచాలని ఆదేశించడం ఎంత అసంబద్ధంగా ఉందొ విద్యా శాఖ అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు.? ఐదు తరగతులకు పద్దెనిమిది సబ్జెక్టులను ఇద్దరు ఉపాధ్యాయులు ఏ విధంగా బోధిస్తారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులను పూర్తిగా దూరం చేసేలా ఈ నిబంధనలు ఉన్నాయని అన్నారు. ఇటీవల జరిగిన బదిలీల్లో 40 మంది పిల్లలు దాటితే ముగ్గురు టీచర్లను ఇచ్చి ఇప్పుడు తీయడం ఎందుకో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఎనిమిదేళ్ల క్రితం రూపొందించిన కాలం చెల్లిన నిబంధనలనే ఇప్పటికీ అమలు చేయజూడడం సరికాదని అన్నారు. ఈ నిబంధనలు యధావిధిగా అమలు చేస్తే ఉన్నత పాఠశాలల్లోనూ ఉపాధ్యాయులపై మోయలేని భారం పడుతుందని, ఇది విద్యా ప్రమాణాలపై, ఫలితాలపై ప్రభావం చూపుతుందని అన్నారు. అసంబద్ధంగా ఉన్న సర్దుబాటు ఉత్తర్వులను సవరించాలని డిమాండ్ చేశారు. మూసివేసిన బడులను తెరిపిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి ఉన్న బడులను మూసివేసే విధానాలను అమలు చేస్తున్నారని, చెప్తున్న మాటలకు చేస్తున్న పనులకు పొంతన ఉండాలని ఉపాధ్యాయులు భావిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మధుసుదన్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# మాల కళ్యాణ పరిచయ వేదిక భవన నిర్మాణనీకి భూమి పూజ చేసిన ఎమ్మెల్యేలు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు), సెప్టెంబర్25:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్ హంటర్ రోడ్డు,న్యూ శాయంపేటలో నందనార్ మాల కళ్యాణ పరిచయ వేదిక భవన నిర్మాణ పనులకు ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు నాగరాజులు పాల్గొని భూమి పూజ చేశారు. ప్రజా ప్రభుత్వం హయాంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముందు వెళ్తుంది. మాల పరిచయ వేదిక భవన అభివృద్ధికీ ఎమ్మెల్యే నిధుల నుంచి నిధులని కేటాయిస్తామని తెలిపారు. అందరు ఒకే చోట కలుసుకునే ఇలాంటి కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వ సహాయ సహకారం ఉంటాయని పేర్కొన్నారు. భవన పరిసర ప్రాంతాల్లో ఉన్న భయనక పరిస్థితిలపై అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాల పెద్దలు, నిర్వాహక కమిటీ సభ్యులు ఎమ్మెల్యేలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,కుల సంఘాల నాయకులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# గౌడ కుల సంఘ నూతన సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికైన రేఖ శ్రీను





**తొలి అక్షరం/మరిపెడ, సెప్టెంబర్ 25:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో గౌడ కుల సంఘ పెద్దల మరియు యువకుల ఆధ్వర్యంలో నూతన సర్పంచిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా కుల సర్పంచ్ గా ఎన్నికైన రేఖ శ్రీను మాట్లాడుతూ అందరూ నామీద నమ్మకంతో ఇంత బాధ్యత పెట్టినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు కచ్చితంగా కుల సంఘం కోసం నా వంతు కృషిగా పని చేస్తాను అని చెప్పారు గవర్నమెంట్ నుంచి మనకు రావలసిన వాటా వచ్చే నిధులు కావచ్చు సంక్షేమ పథకాలు కావచ్చు అందరికీ చేరేలాగా కృషి చేస్తానని అన్నారు ఈ ఎన్నికలో పాల్గొన్నవారు పెద్ద గౌడ్ బోడపట్ల రవి సారకొల్ల గౌడ్ రేఖ వెంకన్న గ్రామ పెద్దలు రేఖ ఉప్పలయ్య పులుసు మల్లేష్ రేఖ నరేష్ పులుసు ఉప్పలయ్య పులుసు వెంకన్న గుండగానీ వెంకన్న గుండాగనీ యాదగిరి బోడపట్ల మల్లయ్య వెంకటయ్య యూత్ అధ్యక్షులు బోడపట్ల రవి ఉపాధ్యక్షులు రేఖ నరేష్ బోడపట్ల అశోక్ రేఖా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# వీఆర్ఎల కుటుంబాలపై సర్కార్ చిన్న చూపేలా ??

**- నియామకాలు చేపట్టాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత..**



**తొలి అక్షరం/ నెల్లికుదురు, సెప్టెంబర్ 25:** రెవెన్యూశాఖలో ఏళ్ల తరబడి పనిచేస్తూ వీఆర్ఎల కుటుంబాలపై సర్కార్ కరుణ చూపడం లేదని సంఘం మండల అధ్యక్షులు నాగుల అనిల్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. బుధ వారం స్థానిక తహసిల్దార్ కొడిచింతల రాజు కు వినతి పత్రాన్నిఅందజేశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వం 81 మరియు 85 జీవో ప్రకారం మొత్తం వీఆర్ఏలు 20555 మందిలో 16,758 మంది కి ఆర్డర్స్ ఇచ్చారని,మిగిలిన 61 సంవత్సరాల పైబడిన 3797 వీఆర్ఏ వారసులంతా నిరుపేద దళిత కుటుంబాలకు చెందిన వారేనని వీరిపై మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జోక్యం చేసుకుని త్వరితగతిన నియామకాలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. 61 సంవత్సరాలు పైబడిన వీ ఆర్ ఏలు . త్వరగా సీసీఎల్ఏ నుంచి ఆదేశాల ఇచ్చి తహసీల్దార్లును కలెక్టరేట్లు నుండి డేటాను సేకరి ంచి విద్యార్హతలను బట్టి ఎటువంటి ఆంక్షలు లేకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వానికోరారు. సంఘం సభ్యులు అజయ్,రాజు నరేష్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నయీమ్ భాయ్ మనుషులం అంటూ పాతబస్తీ గుండాల అక్రమ భూదందాలు..

**తొలి అక్షరం/పటాన్చెరు, సెప్టెంబర్ 25:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంఅమీన్పూర్ మండలం బొమ్మల కుంట గ్రామంలోకొందరు వ్యక్తులు భూ అక్రమాలకు పాల్పడు తున్నవైనం వెలుగు లోకివచ్చింది వివరాల్లోకి వెళ్ళితే,1) చంద్రయ్య 2) వెంకట రెడ్డి 3) సోయల్ 4) మహమ్మద్ రషీద్, హైదరాబాద్ పాత బస్తికి చెందిన వీరు నిర్మాణాలకు సంబంది ంచిన ఎలివేషన్ గ్లాస్ వ్యాపారం అంటు బొమ్మల కుంట గ్రామానికి వచ్చి, భూఆక్రమణలకు పాల్పడుతూ అక్రమ భూ దందాలకు బొమ్మల కుంట గ్రమని అడ్డగా మార్చారు. వీరందరు భవనగిరికి చెందిన నయీం బాయి, అనుచరులుగా చెప్పుకుంటు అక్రమ భూదందాలు చేస్తున్నారు. ఈ ఆక్రమణలో ఒకటీ ఐన బొమ్మల కుంట గ్రామంలోని సర్వే నెంబర్ : 30 లో గల భూమికి సంబంధం లేని మహిళల పేర్లతో వృద్ధుల పేర్లతో నకిలీ పత్రాలను సృష్టించి ఆ భూమి వలకి చెందినది గా చూపుతూ అక్రమ విక్రయాలకు పాల్పడుతూ గ్రామస్తులను నయీమ్ భాయ్ మనుషులమంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అక్రమార్కుల ఆగడాలను అడ్డుకోవలసిన రెవెన్యూ అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తుంన తీరును చూస్తుంటే రెవెన్యూ అధికారులు కూడా నయీమ్ భాయ్, మనుషుల అనిపిస్తుంది అనిఅంటున్న బొమ్మల కుంట గ్రామస్తులు..



## పలువురు బాధితులను పరామర్శించిన “సమ్మయ్యగౌడ్”





**తొలి అక్షరం/నెల్లికుదురు,(కేసముద్రం)సెప్టెంబర్ 25:** ఇటీవల రోడ్ ప్రమాదంలో గాయపడి మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఎసల్ల రాజు,వచ్చాల పూర్ణచందర్ లనుచిలు వేరు సమ్మి గౌడ్ పరామర్శించారు.బుదవారం కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఎసల్ల రాజు ఇటీవల ఉప్పరపల్లి నుండి కేసముద్రం స్టేషన్ కి కారులో వస్తుండగా ప్రమాదానికి గురైన రాజు గాయాలవడంతో వైద్యం చేయించుకున్న అనంతరం హాస్పటల్ నుండి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని,అదేవిధంగా అదే గ్రామానికి చెందిన వచ్చాల ఉమారాణి- సాంబయ్య ల కుమారుడు పూర్ణచందర్ కు ఇటీవల సర్జరీ కావడంతో వారి ఇంటికి వెళ్లిన సమ్మీ గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఇరువురి కుటుంబాలను పరామర్శించారు.అనంతరం సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ మా నుండి మీకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలోఎసల్ల లింగయ్య,గోనె మోహన్,జీజుల సందీప్, రంజిత్, యానాల అశోక్, గూడూరు వినయ్, ఆవుల రాకేష్,ఏర్పుల శ్రీనాథ్,ఎల్లబోయిన భరత్,ఏనిగ మధుకర్‌లు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారిగా ఆరేటి ప్రతాప్ రెడ్డి

### - సన్మానించిన మండల పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం







**తొలి అక్షరం/పాపన్నపేట, సెప్టెంబర్ 25:** పాపన్నపేట మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఆరేటి ప్రతాప రెడ్డి ని మండల పి ఆర్ టి యు సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు పంతులు రాజు , దాసరి సురేష్ ,పత్రికా సంపాదక వర్గ సభ్యులు వెంకట్ రామ్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అంజనా చారి , మహేష్ , పూర్వ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షు లు కృష్ణ కాంత్ ,పూర్వ మండల విద్యాశాఖ అధికారి మోహన్ రాజు , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సురేందర్ గౌడ్ , మహేశ్వర్ , శ్రీనివాస రావు , ఆరోగ్యం పి ఆర్ టి యు సీనియర్ నాయకులు రామ్ రెడ్డి, నర్సింలు, పవన్ కుమార్, ప్రవీణ్ కుమార్ ,శంకర్, అంజా గౌడ్ , విక్రాంత్ రమేష్ ,మధు సుధన్,నిOగప్ప రియాజ్, మల్లేశం, పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్ సంతకం పోర్జరీ చేసిన సర్పంచ్ అరెస్ట్

**తోలి అక్షరం/కురవి,సెప్టెంబరు 25:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం ఇస్లావత్ తండా కి చెందిన ఇస్లావత్ నరేష్ తను సర్పంచ్ గా ఉన్న సమయం లో ఉప సర్పంచ్ సంతకం ఫోర్జరీ చేసి 49000 రూపాయిలు బ్యాంకు నుండి డ్రా చేసిన విషయం లో అప్పటి ఏంపీఓ జి హరిప్రసాద్ విచారణ చేసి పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టగా అట్టి కేసు నందు ఉపసర్పంచ్ సంతకం ఫోర్జరీ వాస్తవమే అని ల్యాబ్ రిపోర్ట్ రావడం తో అట్టి విషయంపై కేసు నమోదు చేసి నరేష్ ని బుధవారం రోజున అరెస్ట్ చేసి జ్యూడిషల్ రిమాండ్ కి పంపడం జరిగిందన్ని కురవి ఎస్ఐ గంద్రతి సతీష్ తెలిపారు.

# చాకలి ఐలమ్మ తిరుగబడ్డ పులి బిడ్డా ఐలమ్మా పాలకుర్తి నీ అడ్డా

**తొలి అక్షరం/ఇనుగుర్తి సెప్టెంబర్ 25:**

విస్నూరు దొర
విచ్చుకున్న కత్తి
పక్కలో బల్లెమై
చూపినావు నీ శక్తి.
కులవృత్తిని గౌరవించి
ఊరికి చేసినావు “ఊడిగం”
మాసిన బట్టల
“మైల” వదిలించినట్టు
విస్నూర్ దొరల పట్టు సడలించినావు.
నాలుగు ఎకరాలు
ఐదుగురు కొడుకులు
ఇద్దరు బిడ్డలు
ఆలుమగలు
అంతా కలిసి తొమ్మిది మంది
నవగ్రహాలైజి
దొరల నాశనానికి
బాటలు వేసినారు.
గడీల “పాలన”
రౌడీల “ఏలన”
నవాబుల తొత్తులు
జిత్తులమారి ఎత్తులు.
విస్నూరు రాంచంద్రా రెడ్డి.
అరవై ఊర్ల “రాజు” అతడు
నవాబుకు జవాబు గాడు
రౌడీ మూకల రా రాజతడు.
పల్లెటూర్లు వాని కంటిలో
పచ్చికామ రంగమ్మలు
వాని చేతిలో రబ్బరు బొమ్మలు.
సకల గుణ హీణుడు
వాని కొడుకు జగన్ రెడ్డి
నలబై ఐదు వేల ఎకరాలకు
రంకుల కొడుకు యజమాని.
అయ్యాకొడుకుల నాలుగు కళ్ళు
ఐలమ్మ నాలుగు ఎకరాల మీద పడ్డవి.
ఉత్పల సంఘం
గుత్పలతో అడ్డుకుని
ఆంధ్ర మహాసభల అండతో
అట్లూరి రాంచంద్రా రెడ్డి
రావి నారాయణ రెడ్డిల బలంతో
పంటను కాపాడుకున్నది
ప్రాణాలు నిలబెట్టుకున్నది.
దేవులపల్లి, పుచ్చలపల్లి, చకిలం
బియన్ రెడ్డి, ధర్మబిక్షం
పెద్దల అండ దొరికింది.
ఐలమ్మ బలం పెరిగింది.
పగబట్టిన దేశ్ ముక్
పాలకుల ఒప్పించి
రజాకార్ల రప్పించి
పంట కొల్లగొట్టేనెపం
ఐలమ్మ ఇంటి మీద
మెరుపు దాడి చేసినాడు
ఉసురు తీయ జూసినాడు.
తిరుగబడ్డ పులి బిడ్డకు
ఊరి అండ దొరకింది
ఉత్సాహం ఎగసింది
కట్టెలు, కారం పొడి, సనుగొయ్యలు
పంచ పాండవులు
ఆమె కొడుకులు
రజాకార్ల తరిమి తరిమి కొట్టినారు
విస్నూరు గడి
కూలగొట్టినారు.
దొర పని పట్టినారు.
జగన్ మోహన్ రెడ్డి
కుక్క చావు సచ్చినాడు.
విస్నూర్ రాంచంద్రారెడ్డి
జనం చేతిలో బందీ
ప్రాణాలు విడిచింది బలిసిన పంది.
ఓరుగంటి ఇంట పుట్టి
చిట్యాల ఇంట కాలుబెట్టి
తెలంగాణ సాయుధ రైతాంగ పోరుసల్పిన
రుద్రమ్మ భుజ బలం
నాగమ్మ బుద్ధి బలం
వెరసి తెలంగాణ ముఖచిత్రం
ఐలమ్మ.



తెలంగాణ తల్లి బొమ్మ
శిల్పుల చేతిలో శిల్పమా !
ఊరికో రూపమా !
ఎందుకీ శాపం..... వద్దు వద్దు.
ఐతే ఐలమ్మది.
కాకుంటే కమలాదేవి
మాట్లాడితే మల్లు స్వరాజ్యం.
వీరిలో ఒక్కరు “ తెలంగాణ తల్లి”
(26 సెప్టెంబర్ చాకలి ఐలమ్మ జయంతి సందర్భముగా)
మీ ..... రాజిరెడ్డి శీలం(ఇనుగుర్తి )

# జిల్లా కలెక్టరేట్‌లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో రాష్ట్రీయ బాలస్వస్థ కార్యక్రమం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్25:** జిల్లా కలెక్టరేట్‌లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో రాష్ట్రీయ బాలస్వస్థ కార్యక్రమం(ఆర్ బీఎస్కే) పై వైద్యారోగ్య శాఖ అధికారి అధికారి డాక్టర్ జి మురళీధర్ సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఉన్న ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు, డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్స్ స్కీం, ఆర్ బి ఎస్ కే డ్రైవర్స్, టీ హబ్ వెహికల్ డ్రైవర్స్ తో జిల్లా వైద్యాదికారి మాట్లాడుతూ టీం మెంబెర్స్ అందరు కూడా, జిల్లాలోని స్కూల్స్, అంగన్వాడి సెంటర్స్ లో ఉన్న పిల్లలను,సివియర్ మాల్ న్యూట్రిషన్ పిల్లలను, గుర్తించి న్యూట్రిషన్ రిహాభిలిటేషన్ సెంటర్కి పంపించాలని,అవసరమైన చికిత్సలను అందించాలని, రక్తహీనత ఉన్న పిల్లలను గుర్తించి, కౌన్సిలింగ్ చేపట్టాలని, కోరడం జరిగింది. సమయపాలన పాటించని వారిపై చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. జి లక్ష్మీనారాయణ డాక్టర్ కుమార్, డిప్యూటీ డెమో కె ప్రసాద్, కె.వి.రాజు హెల్త్ ఎడ్యకేటర్, డిపిహెచ్ఎంఓఐసి మంగమ్మా, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డిపిఓ రుక్మద్దీన్, ఆర్ బి ఎస్ కే టీం సిబ్బంది అందరూ కూడా పాల్గొనడం జరిగింది.





## పాకాల ప్రభుత్వ మెడికల్ కాలేజీ నర్సంపేటకి పార్థివ దేహం వైద్య విద్య నిమిత్తం అప్పగింత

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్25:** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామ నివాసి కోన్ రెడ్డి ఆయిల్ రెడ్డి 85 సంవత్సరాలు అనారోగ్యంతో మరణించగా సమాజ హితం కోరి కుటుంబ సభ్యులు కుమారుడు రామ్మోహన్ రెడ్డి,భార్య ఉపేంద్ర, మనుమడు మనవరాలు, వైద్య విద్య నిమిత్తం మెడికల్ కాలేజీకి అప్పగించుటకు ముందుకు రాగా తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక అంబులెన్స్ లో పార్థివ దేహాన్ని, పాకాల ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్ కి అనాటమీ విభాగం ప్రొఫెసర్ , అనాటమీ సిబ్బంది ప్రేమ్ కుమార్ గార్లకు అప్పగించనైనది.ఈ పార్థివ దేహం తో 100 మంది వైద్య విద్యార్థులు వైద్య విద్యను నేర్చుకుంటారు, శాస్త్ర పరిశోధనకు కూడా తోడ్పడుతుంది.పార్థివ దేహం కాలుస్తే బూడిదవుతుంది పాతి పెడితే మట్టి అవుతుంది అంటారు కాళోజి.కాబట్టి మరణానంతరం మనందరం సామాజిక బాధ్యతగా భావించి, మరణానంతరం శరీర దానం చేసి జీవితాలను ధన్యం చేసుకుందాం, అని ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్ అన్నారు.కేఎంసీ వరంగల్ కు కాళోజి నారాయణరావు తొలి దయాదాన పరులు అలానే కొన్ రెడ్డి ఆయిల్ రెడ్డి కూడా పాకాల ప్రభుత్వమెడికల్ కాలేజీకి మొదటి శరీరధాత అని ప్రిన్సిపాల్ అన్నారు.నేత్ర శరీర అవయవ దానాలు మానవాళికి మహా ఉపయోగాలని, మరణానంతరం అందరం నేత్ర అవయవ శరీర దానాలు చేయడానికి ముందుకు రావలసిందిగా మనవి చేస్తున్నాం సంప్రదించాల్సిందిగా కోరినారు.సోసియేషన్ అధ్యక్షులు కోన్ రెడ్డి మల్లారెడ్డి, ఉపేందర్ రెడ్డి డి రాజమౌళి ఉపాధ్యక్షులు,కే శంకర్రావు యాదవ్ ప్రధాన కార్యదర్శి, సలహాదారు రాజేంద్రప్రసాద్, కార్యనిర్వాక సభ్యులు అనంతుల కేదారి, రామచందర్, మనోహర్, చల్ల వెంకట్రెడ్డి, వీరస్వామి చింతల జయేందర్ రెడ్డి బుచ్చిరెడ్డి తదితర సామాజిక వాదులు పాల్గొన్నారు.



## పాత కక్షతోనే టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న మా పై దాడి చేస్తున్నాడూ..: బాధితురాలు ఈడే బోయిన సునిత

### - ఈ గొడవలకి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు కావాలనే ఈ సమస్యని రాజకీయంగా మళ్లిస్తున్నాడూ... - టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న నుండి మమ్మల్ని రక్షించండి అని వేడుకుంటున్న బాధితురాలు ఈడే బోయిన సునీత



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 25:** మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామంలో 25వ తారీకు 9వ నెల 2024 సాయంత్రం సుమారు 7 గంటల 30 నిమిషాలకు గణేష్ నిమర్జనం నిర్వహించాము. గణేష్ నిమజ్జనంలో దేవుని పాటలు కాకుండా భాష బోయిన వీరన్న కి సంబంధించిన పాటలు పెట్టీ తన అనుచరులతో డ్యాన్స్ చేస్తున్నాడు. ఇదే సమయంలో నా కుమారుడు జస్వంత్ దేవుని నిమర్జనం భక్తి పాటలు కాకుండా భాష బోయిన వీరన్న కి సంబంధించిన పాటలు పెట్టడం ఎందనీ అడగాడు... టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భాష బోయిన వీరన్న తన అనుచరులు మద్యం సేవించిన మైకంలో విచక్షణ రహీతంగా నా కుమారుడు జస్వంత్ (16) పై దాడీ చేసాడు నా కుమారుడు జస్వంత్ దేవుని పాటలు పెట్టాలని వాదించగా దేవుని పాట లేదు ఏం లేదు నా ఇష్టం అని చెప్పేసి పాత కక్షలు మనసులు పెట్టుకొని భాష బోయిన వీరన్న మా కుటుంబ సభ్యుల మీద నిరంతరంగా దాడి చేస్తూ ఉన్నాడు. గతంలో ఓ వివాదంలో కల్పనా అనే అమ్మాయి గొడవలను తన మొబైల్ ఫోన్ లో విడియో రికార్డు చేసిందని అమే పై విచక్షణ రహీతంగా దాడీ చేసిన కేసులో మా మామ గారు ఈద బోయిన మల్లయ్య సాక్ష్యం చేప్పాడని మనసులో పాత కక్షలు పెట్టుకొని మా కుటుంబ సభ్యులపై పదేపదే దాడీ చేస్తున్నాడు......తన కుమారుడు జస్వంత్ పై ఎందుకు దాడీ చేసాడనీ నా భర్త మల్సూర్ అడగక నా ఇష్టం వచ్చినట్టు చేస్తా ఎం చేసుకుంటారో చేసుకో అనీ అహంకార ధోరణీ ప్రవర్తించాడు. మమ్మల్ని తిరుమలాయపాలెం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భాష బోయిన వీరన్న నుండి రక్షించాలని బాధితురాలు ఈద బోయిన సునీత జిల్లా పోలీస్ అధికారులను కోరుతున్నారు..

# టిక్కెట్ల పెంపు కేవలం పదిరోజులే



## - దేవర మూవీ టిక్కెట్ల ధరల పెంపునకు హైకోర్టు కీలక తీర్పు

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'దేవర' కొరటాల శివ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా టికెట్ల ధరల పెంపునకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ కీలక తీర్పును వెలువరించింది. ఈ సినిమా టికెట్ల పెంపునకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ.. 14 రోజుల వరకు ఉన్న అనుమతిని 10రోజులకే పరిమితం చేస్తూ ఆదేశాలిచ్చింది. టికెట్ ధరల పెంపుదల నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిల్ ను విచారించిన కోర్టు పిటీషనర్ వాదనతో ఏకీభవించింది. ఈ సినిమా కోసం టికెట్ల ధరల పెంచాలని దేవర మూవీ టీమ్ ప్రభుత్వాన్ని కోరగా.. దీనికి అనుమతినిస్తూ.. మల్టీప్లెక్స్ థియేటర్లలో ఒక్కో టికెట్‌పై అదనంగా రూ.135 పెంచుకునేందుకు అలాగే సింగిల్ స్క్రీన్‌లలో బాల్కనీ టికెట్‌పై అదనంగా రూ.110, లోయర్ క్లాస్ టికెట్‌పై రూ.60 అధికం చేసేందుకు అనుమతి ఇచ్చింది. రెండు వారాల వరకు టికెట్లపై అదనపు ధరలు ఉంచుకోవచ్చంటూ ఏపీ ప్రభుత్వం జీవో జారీ చేసింది. అయితే ఈ జీవోను సవాలు చేస్తూ.. హైకోర్టులో పిటిషన్ ధాఖలు కాగా..విచారించిన ధర్మాసనం 14 రోజుల వరకు అనుమతిని 10రోజులకే పరిమితం చేస్తూ తీర్పు వెలువరించింది.

# మహేశ్‌బాబు గెటప్‌ను రాజమౌళి పట్టించుకోలేదా ?



ఆర్ఆర్ఆర్ తరువాత రాజమౌళి, హీరో మహేష్‌బాబుతో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఎప్పట్నుంచో ఈ కాంబినేషన్‌లో సినిమా కోసం ఎదురుచూస్తున్నారు మహేష్ అభిమానులు. ఎట్టకేలకు వారి కోరిక త్వరలోనే తీరబోతుంది. ఈ ఇద్దరి కలయికలో రూపొందనున్న చిత్రం 2025, జనవరిలో సెట్స్ మీదకు వెళ్లనుంది. ప్రస్తుతం రాజమౌళి ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్‌లో వున్నారు. మహేష్ కూడా రాజమౌళి చిత్రంలో కనిపించబోయే మేకోవర్ పనిలో వున్నాడు. ఈ చిత్రంలో ఈ సూపర్‌స్టార్ గుబురు గడ్డం, లాంగ్‌హెయిర్‌తో కనిపించబోతున్నాడు. ఇటీవల పలు వేడుకల్లో మహేష్ ఇదే లుక్‌లో మీడియాలో కనిపించిన సంగతి తెలిసిందే. ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రిని కలిసిన మహేష్‌ను ఆలుక్‌లో చూసి ఆయన ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు. రాజమౌళి సినిమాలో తమ హీరో లుక్ అదిరిపోయింది అంటూ సంబరాలు చేసుకున్నారు. అయితే సాధారణంగా రాజమౌళి సినిమాల్లో హీరోలు మేకోవర్‌లో వున్నప్పుడు, అనుకోకుండా బయటి వెళ్లాల్సి వచ్చిన వాళ్ల మేకోవర్‌ను కనిపించడకుండా జాగ్రత్తపడే వారు. వీలున్నంత వరకు ఆ సినిమా ఫస్ట్‌లుక్‌ను రివీల్ చేసే వరకు పబ్లిక్ వేడుకల్లో కనబడకుండా వుండే వారు. ఇందుకు దర్శకుడు రాజమౌళి కూడా ఒప్పుకునేవారు కాదు. ప్రభాస్, ఎన్టీఆర్, రామ్‌చరణ్‌లు రాజమౌళి సినిమా నిబంధనలు పాటించనవారే.అయితే మహేష్‌బాబుకు మాత్రం ఈ విషయంలో రాజమౌళి ఎలాంటి షరతులు విధించలేదని సమాచారం. మహేష్ ప్రస్తుతం రాజమౌళి సినిమా మేకోవర్‌లో వున్నా తరచుగా ఫంక్షన్‌ల్లో పాల్గొంటూ, పబ్లిక్‌లో కనిపిస్తూ లాంగ్‌హెయిర్, గుబురు గడ్డంతో ఫోటోలు కూడా ఇస్తున్నారు. అయితే హీరో మేకోవర్‌లో ఇది ప్రారంభం మాత్రమేనని, ఇంకా రాజమౌళికి కావాల్సిన మేకోవర్‌లో మహేష్ రావడానికి ఇంకాస్త సమయం పడుతుందని అంటున్నారు రాజమౌళి సన్నిహితులు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు రూపొందించాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు బండి రమేష్, శ్రీలంక దేశ అధ్యక్షుడిగా మార్సిస్ట్ పార్టీ నేత




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 25:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్యక్రమాలు ఉద్యమా రూపకల్పన ఈ మహాసభల్లో చేయాలని, భవిష్యత్తు పోరాటాలు ఎలా ఉండాలో నిర్దేశించుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బండి రమేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బూర్జవ పార్టీలు కమ్యూనిస్టు పార్టీలు అంతమైందని హేళన చేస్తున్న తరుణంలో శ్రీలంక దేశ అధ్యక్షుడిగా మార్క్సిస్ట్ పార్టీ నేత ఎన్నుకోబడడం తో ప్రపంచ దేశాలు నివ్వెరపోయినానని ఆయన అన్నారుతిరుమలాయపాలెం మండల పరిధిలోని కాకరవాయి గ్రామంలో సిపిఎం శాఖ మహాసభలో బండి రమేష్ హాజరై ప్రసంగించారు ప్రపంచవ్యాప్తంగా వామపక్షాలకు ఆదరణ లభిస్తుందని, కమ్యూనిస్టు దేశాలైన చైనా, క్యూబా, వియత్నం, ఉత్తర కొరియా,లావోస్ దేశాలలో ప్రజలు ఇబ్బందులు లేకుండా నివసిస్తున్నారని, ఇలాంటి అమెరికా దేశాల్లో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలు సాగుతున్నాయని, దేశంలో మతోన్మాద రాజకీయాలు పెరుగుతున్నాయని, వాటికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు వస్తున్నాయని ఆయన అన్నారు. రానున్న ఐదు రాష్ట్రాలు ఎన్నికల్లో బిజెపి ఓటమి తప్పని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఆరు హామీలు, మూడు గ్రూపులుగా ఉందని,హామీల అమలు చేయడంలో ప్రభుత్వ వైఫల్యం కనబడుతుందని ఆయన అన్నారు. ఈ రాజకీయ నేపథ్యంలో భవిష్యత్తు వామపక్షాల దేని, కార్యకర్తలు అందరూ సమిష్టిగా కలిసి పోరాటాలు నిర్వహిస్తే సిపిఎం కు తిరుగులేని శక్తిగా ఉంటుందని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల ఇన్చార్జి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ స్థానికంగా ప్రజా ఉద్యమాలు చేయడం ద్వారానే పార్టీ అవుతుందని, ఆ దిశగా కార్యకర్తలు సాగాలని, ఐక్యంగా ముందుకు పోతే తిరుగులేని శక్తిగా తయారవుతారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ బింగి రమేష్ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ స్థానిక సమస్యలు తీసుకొని పోరాటం చేయాలని కాకరవాయి గ్రామంలో పోరాటాలు సిపిఎం గా చేసావని భవిష్యత్తులో కూడా చేయాలని ఆయన అన్నారు.ఈ మహాసభల సందర్భంగా కాకరవాయి సిపిఎం గ్రామ నూతన శాఖ కార్యదర్శిగా వీరబోయిన నాగయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ శాఖ మహాసభలో సిపిఎం నాయకు లు కొత్తపల్లి వెంకన్న గుండాల వెంకన్న వల్లోజు పరిపూర్ణ చారి కొత్తపల్లి మధు సురిగి సతీష్ కొత్తపల్లి నాగరాజు పెనుగొండ గోవిందయ్య కొత్త మధు కొత్తపల్లి నవీన్ సురిగి సతీష్ మక్కాల ఉపేందర్ కుంభం నరసయ్య అనిత కొత్తపల్లి పద్మ పాల్గొని ప్రసంగించారు. ఈ మహాసభలో గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ధనుష్ మూవీలో అర్జున్‌రెడ్డి భామ

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న వన్ ఆఫ్ ది టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్లలో ఒకడు కోలీవుడ్ స్టార్ యాక్టర్ ధనుష్ రీసెంట్‌గా రాయన్‌తో బ్లాక్ బస్టర్‌ను ఖాతాలో వేసుకున్న ధనుష్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో నటిస్తోన్న కుబేర షూటింగ్ దశలో ఉంది. ఇక ప్రస్తుతం ఇడ్లీ కడై టైటిల్‌తో రాబోతున్న సినిమా కూడా చేస్తున్నాడు. కాగా ఈ చిత్రంలో అర్జున్ రెడ్డి హీరోయిన్ షాలినీ పాండే కీలక పాత్రలో నటిస్తున్నట్టు తాజా వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. దీనికి సంబంధించి మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదే నిజమైతే లాంగ్ గ్యాప్ తర్వాత ప్రేక్షకుల ముందుకు రాబోతున్న అర్జున్ రెడ్డి భామను ధనుష్ సిల్వర్ స్క్రీన్‌పై ఎలా ప్రజెంట్ చేయబోతున్నాడన్నది ఆసక్తికరంగా మారింది. ఈ చిత్రంలో నిత్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. అరుణ్ విజయ్, సత్యరాజ్, అశోక్ సెల్వన్, రాజ్‌కిరణ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆకాశ్ (డెబ్యూ) నిర్మిస్తోన్న ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. జీవీ ప్రకాశ్ కుమార్ ఇప్పటికే 2 పాటలను కంపోజ్ చేయగా.. ప్రస్తుతం పాటల చిత్రీకరణ కొనసాగుతున్నట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం.



# దేవర మూవీ కోసం ఫ్యాన్స్ ఎదురుచూపు

సుమారు ఆరేండ్ల తర్వాత జూ. ఎన్టీఆర్ దేవరతో ప్రేక్షకుల ముందుకు వస్తుండడంతో ఈ సినిమా కోసం ఫ్యాన్స్ వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. అయితే ఈ మూవీ ఇటీవల ప్రతి విషయంలో హాట్ టాపిక్‌గా మారుతున్న విషయం తెలిసిందే. ప్రారంభం నుంచి నెగిటివిటీనే ఎక్కువగా తెచ్చుకున్న ఈ సినిమా.. ట్రైలర్ విడుదలయ్యాక మరింతగా చర్చలకు దారి తీసింది. ఆపై ఇటీవల ప్రీ రిలీజ్ ఈవెంట్ కూడా రద్దవడంతో దేవర సినిమాకు ఏదీ కలిసి రావడం లేదని అంతా అనుకున్నారు. అయితే ఇప్పుడు ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ అలాంటి వార్తలన్నింటికి చెక్ పెడుతోంది. అనూహ్యంగా దేవర ఓవర్‌సీస్ బుకింగ్స్ సినీ వర్గాలలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఓ వైపు రెండు తెలుగు రాష్ట్రాల్లో దేవర టికెట్ రేట్లు పెంచుకునే వెసులుబాటు, ప్రీమియర్ షోస్‌లకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రత్యేకమైన అనుమతులు రావడంతో దేవర టీం మంచి జోరులో ఉంది. ఈ క్రమంలో తాజాగా సినిమా ఓవర్సీస్ అడ్వాన్స్ బుకింగ్స్ కూడా రికార్డులు తిరగరాస్తుండడంతో అభిమానులు సంబురాలు చేసుకుంటున్నారు. ఇకపోతే రెండు తెలుగు రాష్ట్రాలలో మాత్రం దేవర సినిమా టికెట్ల అడ్వాన్స్ బుకింగ్స్ విషయంలో సోషల్ మీడియాలో పెద్ద రచ్చే జరుగుతుంది. కొంతమంది బుకింగ్స్ బాగా ఉన్నాయని, అల్రేడీ హౌస్‌ఫుల్స్ అయ్యాయని బుక్ మైషోలో రెండు రోజుల్లో టికెట్లు అమ్ముడై కల్కి బుకింగ్స్‌ను దాటి పోయాయని అంటుండగా.. మరికొంతమందేమో అసలు టికెట్లు తెగట్లేవని, థియేటర్లు ఖాళీగా ఉన్నాయంటూ స్క్రీన్ షాట్లతో పోస్టులు పెడుతూ నెటిజన్ల బుర్రలు పాడయ్యేలా చేస్తున్నారు. వీటిలో ఏది నిజమో ఏది అబద్ధమో తెలియక ఫ్యాన్స్, సినీ లవర్స్ తలలు పట్టుకుంటున్నారు. అయినప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో మాత్రం దేవర ఫీవర్ మొదలైంది.

